# హనుమాన్‌నగర్‌లో పెంకుటిల్లు దగ్ధం



మంటలను చల్లార్చుతున్న ఫైర్ సిబ్బంది



ఇంట్లో చెలరేగుతున్న మంటలు

- ఫైర్ సిబ్బంది సత్వర స్పందనతో తప్పిన భారీ ప్రమాదం

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 21: పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో రంగు సుధాకర్‌కు చెందిన పెంకుటిల్లు బుధవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో విలువైన బంగారు, వెండి ఆభరణాలు, సర్టిఫికెట్లు, నిత్యావసర సరుకులు, టీవీ, బెడ్స్, గ్యాస్ సిలిండర్లు అగ్నికి ఆహూతయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రంగు సుధాకర్ ఇంట్లో కిరాయి ఉంటున్న రవి, సంజీవ్ కుటుంబాలు సమ్మక్క-సారమ్మ జాతరకు వెళ్లారు. బుధవారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో హనుమాన్‌నగర్ వాసులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన ఫైర్ అధికారి శ్రీనివాస్, ఎస్ఐ శ్రీనివాస్, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఫైర్ సిబ్బంది దాదాపు గంట పాటు శ్రమించి భారీ ప్రమాదం జరుగకుండా కాపాడారు. కాలనీలో పక్కన గల ఇండ్లకు మంటలు వ్యాపించకుడా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ప్రమాదంలో రెండు పెంకుటిండ్లు పాక్షికంగా కాలిపోయాయి. ఫైర్ సిబ్బంది సమాచారం అందించిన సత్వరమే స్పందించడంతో దాదాపు రూ. 6లక్షల విలువైన సామగ్రి, వస్తువులను కాపాడినట్లు ఫైర్ స్టేషన్ ఎస్ఐ దేవనంది శ్రీనివాస్ వివరించారు. అయితే ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదంలో దాదాపు రూ 4.50లక్షల నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు.



డైరీ, క్యాలెండర్లు విడుదల చేస్తున్న ఎస్ఈ, ఇంజినీర్లు

## ఇంజినీర్స్ అసోసియేషన్ డైరీ విడుదల

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 21: రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రంలో తెలంగాణ స్టేట్ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్, అసిస్టెంట్ ఇంజినీర్స్ అసోసియేషన్ - 2024 డైరీ, క్యాలెండర్‌ను విద్యుత్ కేంద్రం సూపరింటెండెంట్ ఇంజినీర్(ఎస్ఈ) పీ విజేందర్ బుధవారం విడుదల చేశారు. ఈ మేరకు రామగుండంలోని బీ థర్మల్ విద్యుత్ ప్లాంట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యుత్ కేంద్రం డివిజనల్ ఇంజినీర్లు శంకరయ్య, శ్రీనివాసరావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ శ్రీవాణి, అసిస్టెంట్ ఇంజినీర్లు అనిల్, రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE



★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

CHANGE OF NAME

★I, SIGURLA NARESH, R/o. 4-8/1, Bommena Village, Kathlapur Mandal, Jagitial Dist.-505 306, T.S. Changed My Name as CHIGURLA NARESH, S/o. Bakkanna. NT-311617

WANTED

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999. NT-313897-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571 91827 77194

## బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 21: మండల కేంద్రంలోని హరిహర దేవాలయంలో బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఆలయ నిర్వాహకుడు ఎరబాటి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## స్టేట్ కోఆర్డినేటర్‌గా సతీశ్



సతీశ్‌కు నియామక పత్రం అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 21: యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ విభాగం స్టేట్ కో-ఆర్డినేటర్‌గా పెద్దపల్లి లోని రంగంపల్లికి చెందిన కొండి సతీశ్‌ను నియమించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి ప్రకటించారు. పురపాలక ,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కొండి సతీశ్‌కు నియమాక పత్రాన్ని అందజేసినట్లు రాష్ట్ర చైర్మన్ నరేశ్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయరమణారావు, శివసేనారెడ్డిలకు సతీశ్ కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 21: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 25,26న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సదస్సుకు విద్యార్థి సంఘాల నేతలు, మేధావులు, ప్రజాస్వామ్య వాదులు హాజరై విజయవంతం చేయాలని ఓయూ పరిశోధన విద్యార్థి ఆజాద్ కోరారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. అనంతరం బస్‌స్టాండ్ సమీపంలోని డాక్టర బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట వాల్ పోస్టర్ విడుదల చేశారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలోని విద్యార్థి సంఘాలను ఏకం చేసేందుకు హైదరాబాద్‌లో అఖిల భారత విద్యార్థి సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ప్రజాఫ్రంట్ నాయకులు నిదానపురం కొమురయ్య, గుమ్మడి కొమురయ్య, బోడకుంట శంకరయ్య, గాండ్ల మల్లేశం, బాలసాని రాజయ్య, భరత్, గణేశ్, శ్రావన్, సనత్, విక్రమ్, నాగరాజు, పాల్గొన్నారు.



:కాల్వశ్రీరాంపూర్ : మీర్జంపేట లో సమ్మక్క సారలమ్మ గద్దెలకు తీసుకువస్తున్న కంకవనం



ఫర్టిలైజర్ సిటీ : సారలమ్మను గద్దెకు తీసుకువస్తున్న కోయ పూజారులు

# గద్దెకు చేరుకున్న సారలమ్మ

- శివసత్తుల పూనకాలతో పులకించిన జనం
- అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



ధర్మారం: అమ్మవారిని గద్దెపై ప్రతిష్ఠిస్తున్న కోయ పూజారులు



ఓదెల : అమ్మవారిని గద్దెపైకి తీసుకువస్తున్న కోయ పూజారులు

ఓదెల, ఫిబ్రవరి 21: డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్యన సారలమ్మ దేవతను కోయ పూజారులు గద్దెకు తీసుకువచ్చారు. అమ్మవారి రాకతో ప్రజలు భక్తి పారవశంతో ఉప్పొంగి పోయారు. కొలనూర్, మడక గ్రామాల్లో సమ్మక్క-సారలమ్మ జాతర బుధవారం వైభవంగా ప్రారంభమైంది. కొలనూర్ గుట్టల్లోని గుహలోంచి (చోరిక) సారలమ్మ వనదేవతను కోయపూజారులు గద్దెకు తీసుకువచ్చారు.పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డితో పాటు ప్రత్యేక పోలీసు బందోబస్తును నిర్వహించారు. తహసీల్దార్ యాకన్న, వివిధ జీపీ ల కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది సౌకర్యాలను పర్యవేక్షించారు. జాతర చైర్మన్ దేవిడి శ్యాంరెడ్డి, మడకలో నోముల ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

**సుల్తానాబాద్ మండలంలో..**

సుల్తానాబాద్ రూరల్, ఫిబ్రవరి 21: మండలంలోని నీరుకుళ్ల, గర్రెపల్లి ,నారాయణపూర్, తొగర్రాయి లో సారలమ్మను గద్దెకు తీసుకువచ్చారు. సీఐ జగదీశ్, ఎస్ఐ వినీత బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇక్కడ జాతర కమిటీ చైర్మన్లు నర్సయ్య, బొల్లం లక్ష్మణ్, మూల హరీశ్, శ్రీనివాస్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, కమిటీ సభ్యులు,గ్రామాల పెద్దలు ఉన్నారు. నీరుకుళ్ల జాతరలో పరిసరాల శుభ్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆటపాటలతో భక్తులకు అవగాహన కల్పించింది. కళాకారులు స్నేహలత, నర్సింగ్, శంకర్ గౌడ్, రవీందర్, సరిత, స్వప్న, స్పందన ఉనారు.

**పెద్దపల్లి మండలంలో..**

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 21 : తుర్కలమద్దికుంట, హన్మంతునిపేట, పెద్దకల్వల గ్రామాల్లో సారలమ్మను గద్దెల పైకి తీసుకొచ్చారు.కమిటీ చైర్మన్ పొల్సాని సుధాకర్‌రావు, భయ్య కొమురయ్య యాదవ్, ఎర్రం భూమయ్య, తీగల ధర్మపురి, గుజ్జుల గోవింద్, బండి సతీశ్ పాల్గొన్నారు. తుర్కలమద్దికుంటలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పెద్దకల్వలలోని హుస్సేన్‌మియా వాగు సమీపంలో జాతర కమిటీ చైర్మన్ నర్ల పోల్‌రాజు యాదవ్,సలేంద్ర రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ కృష్ణ, ఎస్ఐలు లక్ష్మణ్‌రావు, మల్లేశ్ బందోబస్తు పర్యవేక్షించారు.

**జూలపల్లి మండలంలో..**

జూలపల్లి, ఫిబ్రవరి 21:అబ్బాపూర్, తేలుకుంటలోని పోశమ్మతల్లి, రామప్ప గుట్టల్లో వన దేవతల జాతర మహోత్సవం భక్తుల ఆనందోత్సహాల మధ్య ప్రారంభమైంది. తేలుకుంటలో మాజీ సర్పంచ్ సొల్లు పద్మ దంపతులు శివసత్తులకు ఒడి బియ్యం సమర్పించారు. ఇక్కడ జాతర కమిటీ చైర్మన్లు పసునూటి శ్రీనివాస్, చొప్పరి శేఖర్, నాయకులు గాండ్ల చంద్రయ్య, బొడిగె లక్ష్మీ నారాయణ, సొల్లు శ్యామ్, గొడిశెల ధర్మయ్య, కత్తెర్ల రాజేశం, జంగిలి లచ్చయ్య పాల్గొన్నారు.

**కాల్వశ్రీరాంపూర్ మండలంలో..**

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి21 : మీర్జంపేట, పెగడపల్లిలో గద్దెలపైకి కంకవనం, అమ్మవారిని తీసుకువచ్చారు. మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు ఆటోలు, బస్సులు, ద్విచక్రవాహనాల ద్వారా పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు.

**ధర్మారం మండలంలో..**

ధర్మారం,ఫిబ్రవరి21: ధర్మారం, నందిమేడారం, బొట్లవనపర్తి, దొంగతుర్తి,ఎర్రగుంటపల్లి, కటికెనపల్లి, కొత్తూరు,చామనపల్లి,నర్సింగాపూర్‌లో ఉత్సవ కమిటీలు సారలమ్మను గద్దెపైకి తీసుకువచ్చారు. అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

**మంథని మండలంలో..**

మంథని రూరల్, ఫిబ్రవరి 21: గోపాల్‌పూర్, ఖానాపూర్‌లో పగిడిద్దరాజు, గోవిందరాజు, సారలమ్మను గుట్ట ప్రాంతాల నుంచి కోయ పూజారులు గద్దెలపైకి తీసుకువచ్చారు. సమీప గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

**కమాన్‌పూర్ మండలంలో...**

కమాన్‌పూర్, ఫిబ్రవరి 21: గుండారం, పెంచికల్ పేట శివారులో వనదేవతల జాతర వైభవంగా ప్రారంభమైంది. వన దేవత ఆగమనం తో శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు కమాన్‌పూర్ ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

## జనసంద్రమైన జనగామ



ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 21: జనగామ శివారు గోదావరి ఒడ్డున సమ్మక్క-సారలమ్మ జాతరకు మొదటి రోజు వేలాది సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆ ప్రాంతమంతా జనసంద్రంగా మారింది. స్థానిక సింగరేణి ఇల్లందు గెస్ట్ హౌజ్ సమీపం నుంచి రాత్రి 8గంటల సమయంలో సారలమ్మను డప్పుచప్పుళ్లు, పోలీసుల బందోబస్తుతో కోయ పూజారులు సంప్రదాయబద్ధంగా గద్దెకు చేర్చారు. అమ్మవారు చేరుకోవడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు సమర్పించుకున్నారు. ఉదయం నుంచి భక్తులు సమీప గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించి అమ్మవారు గద్దెలను దర్శించుకున్నారు. జాతర కమిటీ అధ్యక్షుడు పిన్నింటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించారు.

**గోలివాడలో..**

అంతర్గాం, ఫిబ్రవరి 21: గోలివాడ గోదావరి తీరాన మొదటి రోజు సారలమ్మతో పాటు పగిడిద్దరాజు, గోవిందరాజులను కోయ పూజారులు గద్దెలపై తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాతర కమిటీ చైర్మన్ హనుమాన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

### అమ్మవార్ల చూపు ప్రజలకు కొండంత అండ

సుల్తానాబాద్, ఫిబ్రవరి 21 : అడవి తల్లులైన సమ్మక్క- సారలమ్మల చల్లని చూపు ప్రజలకు కొండంత అండ అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను తెలుపుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థి దశలోనే మన సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తున్నామని నరేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం విద్యార్థు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



సుల్తానాబాద్ : అల్ఫోర్స్ స్కూల్ లో విద్యార్థుల ప్రదర్శన



ఫర్టిలైజర్ సిటీ: అమ్మవార్లకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ దంపతులు



సుల్తానాబాద్ రూరల్ : సారలమ్మను గద్దెకు తీసుకువస్తున్న భక్తులు

## భక్తులకు నీటి కొరత లేకుండా చూడాలి



అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 21: పెద్దపల్లి నియోజకవర్గంలోని కాల్వశ్రీరాంపూర్, ఓదెల, జూలపల్లి, సుల్తానాబాద్, పెద్దపల్లి మండలాల్లో నిర్వహిస్తున్న సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తులు, ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజయరమణారావు నీటి పారుదల అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నీటి పారుదల శాఖ అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతరకు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దత్తున తరలివస్తారని తెలిపారు. భక్తులకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక్కడ ఎస్సారెస్పీ అధికారులు ఎస్ఈ సత్యరాజ్, ఈఈ శ్రీనివాస్, డీఈలు నవీన్, రవీందర్, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## లక్ష్య సాధనలో డ్రాగ్‌లైన్ పనితీరు కీలకం

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 21 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-3 ప్రాజెక్టు వార్షిక లక్ష్య సాధనలో డ్రాగ్‌లైన్ పనితీరు కీలకమని సంస్థ డైరెక్టర్ (పీఅండ్‌పీ) జీ వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఏరియా జీఎం ఎల్వీ సూర్యనారాయణతో కలిసి ప్రాజెక్టు వ్యూపాయింట్ ద్వారా పని స్థలాలు, యంత్రాల పనితీరు, బొగ్గు ఉత్పత్తి తదితర అంశాలను పరిశీలించారు. వార్షిక లక్ష్యానికి మరో 40రోజుల గడువు మాత్రమే ఉందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు వార్షిక లక్ష్యంలో వెనుకబడిన ఉత్పత్తిని రోజు వారీగా నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. సంస్థలోనే ఓసీపీ-3 ప్రాజెక్టులో ఉన్న డ్రాగ్‌లైన్ అతిపెద్ద యంత్రమని గుర్తు చేశారు. దీని పని తీరును ఎప్పటికప్పుడు సమీక్షించుకొని వంద శాతం ఉత్పత్తి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. యంత్రాల మరమ్మతులపై దృష్టి సారించి పని గంటలు పెంచుకోవాలన్నారు. ఆయన వెంట పీవో మధుసూధన్, సర్వే అధికారి నర్సింగరావు, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ ఉన్నారు.

## వనదేవతల జాతర నిర్వహణపై అవగాహన

జూలపల్లి, ఫిబ్రవరి 21 : మేడారంలో జరుగుతున్న వన దేవతల జాతర నిర్వహణ తీరుపై తేలుకుంట కేజీబీవీ పాఠశాలలోని 8, 9 తరగతుల విద్యార్థులు రీతిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికార పక్షం, ప్రతిపక్షం, అధికారులు, మీడియా ప్రతినిధులుగా విడిపోయారు. జాతరలో రవాణా, తాగునీరు, పరిశుభ్రత, మూత్రశాలలు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, ప్లాస్టిక్ నిర్మూలన, చెత్త సేకరణ, దారిలో నీటి లభ్యత, రద్దీ నిర్వహణ, మాంసాహార వ్యర్థాలు, మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై చర్చించారు. అందరూ అమ్మవార్ల జాతరను విజయవంతం చేయడానికి కృషి చేస్తామని తీర్మానం చేశారు. జిల్లా పరిషత్ మోడల్ సమావేశం ఏర్పాటు చేసి నీటి సరఫరా, పారిశుధ్యం, రవాణా, ప్రజారోగ్యం, పోలీస్ శాఖ, వసతి, మాంసాహార వ్యర్థాల నిర్వహణ, రోడ్లు, ఆర్థిక శాఖ, చైర్మన్ పాత్ర గురించి వివరించారు. ఇక్కడ ప్రత్యేకాధికారి వరుణ్‌జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలి

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 21: సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సూచించారు. గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సీనియర్లకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో జోష్ నింపారు. ఇక్కడ ప్రిన్సిపాల్ మాధవి, కార్పొరేటర్ మహంకాళి స్వామి, నాయకులు బొంతల రాజేశ్, పెద్దల్లి ప్రకాశ్, తిప్పారపు శ్రీనివాస్ ఉన్నారు.

## మేడిపల్లి ఓసీపీ సందర్శన

గోదావరిఖని, ఫిబ్రవరి 21: సింగరేణి మేడిపల్లి ఓసీపీ గనిని ఈఏసీ చైర్మన్ శరద్ సింగ్ నేగ , మెంబర్ లలిత్ కపూర్, మహిపాల్ సింగ్, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్, క్లైమేట్ చేంజ్ తరుణ్, సీఈఏ హరీశ్‌కుమార్‌లతో కూడిన బృందం బుధవారం సందర్శించింది. సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి, ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ జీఎం గణపతి వారికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మేడిపల్లి ఓసీపీ పర్యావరణ అనుమతులు, రేమిడేషన్ ప్లాన్, గని మూసివేతకు సంబంధించిన పర్యావరణ పరిరక్షణ, సంరక్షణలో భాగంగా చేపడుతున్న చర్యలను తనిఖీ చేశారు. మేడిపల్లి ఓసీపీ గనిని మరో రెండేళ్లలో సాధారణ స్థితికి తీసుకురావడానికి సూచనలు చేశారు. అధికారులు రవికిరణ్, శ్రీనివాస్, ఆంజనేయ ప్రసాద్, రామ్మోహన్, సైదులు, ప్రభాకర్, అభిలాష్, మల్లికార్జున్, వీరారెడ్డి తదితరులున్నారు.

## భక్తులకు అన్నదానం అభినందనీయం

మంథని, ఫిబ్రవరి 21: మేడారం వెళ్లే భక్తులకు ఆర్యవైశ్య అభ్యుదయ, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేయడం అభినందనీయమని మంథని ఆర్డీవో హనుమానాయక్ అన్నారు. మంథని బస్టాండ్ ఆవరణలో మేడారం వెళ్లే భక్తులకు బుధవారం అన్నదానం ఏర్పాటు చేయగా ఆర్డీవో వడ్డించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్, మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖరం, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభం

మంథని రూరల్, ఫిబ్రవరి 21: మండలంలోని ఎక్లాస్‌పూర్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించిన రెండు మెటల్ రోడ్ల పనులను ఎంపీపీ కొండా శంకర్ బుధవారం ప్రారంభించారు. సూరయ్యపల్లి గ్రామానికి ఈజీఎస్ ద్వారా రూ.39లక్షలు మంజూరు చేయడంపై కాంగ్రెస్ నాయకులు ఎరుకల సురేశ్ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## సెలవు ప్రకటించాలి

జ్యోతినగర్, ఫిబ్రవరి 21: సమ్మక్క-సారలమ్మ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు బుషిపాక సంతోష్ మహారాజ్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు, ఆచారాలను ప్రభుత్వం పరిగణంలోకి తీసుకోవాని కోరారు.

## ఆత్మీయ సన్మానం

రామగిరి, ఫిబ్రవరి 21: ఈనెల 29న ఉద్యోగ విరమణ పొందనున్న సర్వే జీఎం పీ శశికాంత్ రవిని బుధవారం ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్ రావు, ఏపీఏ ఇన్‌ఛార్జి జీఎంలు నాగేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన్ను శాలువాతోసన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఇంజనీర్లు ఎలీషా, సీతారామం, ఎస్ఓటూ జీఎం శ్రీనివాసులు, పీఓ రాధాకృష్ణ, ఎస్ఓ వెంకటరమణ, సర్వే అధికారి జైనులబద్దీన్, డీజీఎం చంద్రశేఖర్, పీఎం రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి రాజారెడ్డి, ఎస్ఓ లక్ష్మీనారాయణ, రాజేశ్వరి, శ్యామల తదితరులున్నారు.

## ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవం

సుల్తానాబాద్‌రూరల్, ఫిబ్రవరి 21: తొగర్రాయిలో నాలుగు ఐమాక్స్ లైట్స్ మంజూరయాయి. గ్రామంలోని ఎస్సీ కాలనీ, ప్రైమరీ స్కూల్, ప్రధాన చౌరస్తా, రేణుకా ఎల్లమ్మతల్లి ఆలయ ఆవరణలో వీటిని మాజీ సర్పంచ్ క్యాదసి పద్మ-చంద్రమౌళి ప్రారంభించారు. సహకరించిన కనుకుల విండో చైర్మన్ కోట వీణ-రాజమల్లారెడ్డి, వైస్ ఎంపీపీ కోట స్వప్న-రాంరెడ్డి, మాజీ సర్పంచ్ కర్క తిరమల-శంకర్‌రెడ్డి, నాయకులు కొమురయ్య, శ్రీనివాస్, పెద్ద కొమురయ్య, శ్రీనివాస్‌గౌడ్, రాంచంద్రరెడ్డి, కిషన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణి

సుల్తానాబాద్ రూరల్, ఫిబ్రవరి,21: ఐతరాజ్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ధీకొండ భూమేశ్‌కుమార్-భావని దంపతుల పెండ్లి రోజు సందర్భంగా గ్రామానికి చెందిన లక్ష్మికి రూ. 2వేలు బుధవారం అందజేశారు. భూపతిపూర్ కేజీబీవీలోని 45 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌వో స్వప్న, నాయకులు వెంకన్న పట్టేల్, రమణచారి, మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## బీఎల్‌వోలతో అదనపు కలెక్టర్ సమీక్ష

జ్యోతినగర్, ఫిబ్రవరి21: రామగుండం నియోజకవర్గంలోని బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లతో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ బుధవారం ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయం హాలులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదులో మార్పులు చేర్పులు, ఇంటింటా సర్వే, నూతన ఓటరు కార్డుల పంపిణీ అంశాలపై చర్చించారు. అలాగే డిగ్రీ, పీజీ ఇంజినిరింగ్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్స్, క్యాంపస్ అంబాసిడర్స్‌లతో ఓటరు నమోదులో భాగంగా ఫామ్ 6,7,8కి సంబంధించి నమోదు, మార్పులు, చేర్పుల ప్రాసెసింగ్‌లపై శిక్షణ ఇచ్చారు. అనంతరం రామగుండం తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు నమోదు పక్రియ అంశాలపై చర్చించారు. ఇక్కడ రామగుండం, అంతర్గాం తహసీల్దార్లు కుమారస్వామి, రామ్మోహన్, సురేశ్, డిప్యూటీ తాహాశీల్దార్లు తిరుపతి, విజయ్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, డీఎంసీ మెప్మా రజిని, బూత్ లెవెల్ ఆఫీసర్లు ఉన్నారు.